జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం, మార్చి 20, 2024 పేజీలు : 6

# ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

## ఎకరాకు పదివేల పరిహారం ఇవ్వాలి

- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్
- ముస్తాబాద్ లో విద్యుత్ స్తంభం విరిగిపడి మృతి చెందిన ఎల్లయ్య కుటుంబానికి ప్రభుత్వం 10లక్షల సాయం అందించాలి
- రైతుభీమా ద్వారా ₹5లక్షల సాయాన్ని వెంటనే విడుదల అయ్యేట్టు చూడాలని జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి చెప్పిన మాజీ ఎంపీ వినోద్ కుమార్
- వడగళ్ల వర్షం కారణంగా చేతికొచ్చిన పంటలునెలపాలయ్యాయి
- పంట నష్టం పై వెంటనే అంచనా వేయించాలని కలెక్టర్ కు ఫోన్
- గన్నేవానిపల్లి ,సేవాలాల్ తండా రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి
- పంట నష్టంపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి
- సిరిసిల్ల తెలంగాణ భవన్ లో మీడియా సమావేశం
- కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలి




సిరిసిల్ల మార్చి 19 (ప్రజా జ్యోతి) : వడగళ్ల వర్షం కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకు పది వేల పంట నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ అన్నారు.ముస్తాబాద్ మండల కేంద్రంతో పాటు పోతుగల్, సేవాలాల్ తండా, గన్నేవానిపల్లి,తంగళ్లపల్లి మండలం ఓబులాపూర్ గ్రామాల్లో వడగళ్ల వర్షం కారణంగా దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన అనంతరం సిరిసిల్ల పట్టణంలోని తెలంగాణ భవన్ లో మీడియా సమావేశంనిర్వహించారు.అంతకు ముందు ముస్తాబాద్ మండల కేంద్రంలో నిన్న వడగళ్ల వర్షం కారణంగా చెట్టు,విద్యుత్ స్తంభం విరిగి పడిన సంఘటనలో మృతి చెందిన ఎల్సాని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం 10లక్షల సాయం అందించడంతో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మృతుడికి రైతు భీమా చేయడం జరిగిందని, 5లక్షల రైతుభీమా సొమ్మును వెంటనే రైతు కుటుంబానికి వచ్చే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ కు పోన్ చేసి తెలపడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి వేలాది రూపాయలు ఖర్చు పెట్టి పంటలు సాగు చేశారని...వడగళ్ల వానతో రెక్కల కష్టం నేలపాలవ్వడంతో రైతులు కన్నీరు పెడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి

మిగతా 2లో..

- పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్
- పాఠశాల పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలి.
- పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



# పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

జమ్మికుంట, మార్చి19( ప్రజా జ్యోతి): పదవ తరగతి విద్యార్థులు ప్రశాంతంగా, భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాస్తూ మంచి మార్కులు సాధించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్ష రాస్తున్న తీరును పరిశీలించారు. ఎంతమంది పరీక్ష రాస్తున్నారు.. ఎందరు హాజరయ్యారు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని పరీక్షల చీఫ్ సూపరిండెంట్ ను కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

# జాతీయ రహదారి నిర్మాణానికి భూ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి



- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మంచిర్యాల వరంగల్ గ్రీన్ ఫీల్డ్ కారిడార్ నిర్మాణానికి భూ సేకర ప్రతిపాదనలు రూపొందించాలి
- భూ సేకరణ ప్రతిపాదనల రూపకల్పనపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి- 19: వరంగల్ -మంచిర్యాల మధ్య 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ కారిడార్ జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ చేపట్టుటకు భూ సర్వే నిర్వహించి శనివారం లోగా సంబంధిత నివేదికలుసమర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన క్యాంప్ కార్యాలయంలో మంచిర్యాల-వరంగల్ జాతీయ రహదారి భూ సేకరణ సర్వే ప్రతిపాదనల రూపకల్పనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, వరంగల్-మంచిర్యాల మధ్య 4 వరుసల గ్రీన్ కారిడార్ జాతీయ రహదారి కోసం పెద్దపల్లి జిల్లాలోని మంథని, రామగిరి, ముత్తారం మండలాల్లో అవసరమైన భూ సేకరణ చేపట్టుటకు సర్వే చేసి ప్రతిపాదనలను తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. రోడ్లు, భవనాల శాఖ, అటవీ శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, మిషన్ మిగతా 2లో..

# అధికారం పోయాక సుద్దపూస మాటలా

- బిఆర్ఎస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించినప్పుడు వినోద్ రావు కనిపించ లేద?
- దొరికిన డబ్బు తనది కాదని ప్రమాణానికి సిద్ధమా!
- బీఆర్ఎస్ కథ ముగిసిపోయింది
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కథలాపూర్, మార్చి 19(ప్రజాజ్యోతి): అధికారం పోయాక వినోద్ రావు ఇప్పుడు సుద్దపూసలా మాట్లాడుతున్నాడనీ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.మంగళవారం కథలాపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నేత వినోద్ రావు పార్టీ ఫిరాయింపులపై నంగనాచి కబుర్లు చెబుతున్నాడనీ అన్నారు.పదేళ్ల పాటు కేసీఆర్ విచ్చలవిడిగా ఎమ్మెల్యే లను ప్రలోభ పెట్టినప్పుడు వినోద్ రావు కనిపించలేదా అని ప్రశ్నించారు.కేసీఆర్ కు సన్నిహితుడైన వినోద్ రావుకు పార్టీ ఫిరాయింపులు రాజ్యాంగ వ్యతిరేకమని తెలియదా అప్పుడు ఆయనకెందుకు చెప్పలేదన్నారు.న్యాయవాది కూడా మిగతా 2లో..



## లోక్ సభ ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దులో

# చెక్ పోస్ట్ లు ఏర్పాటు

- చెక్ పోస్ట్ ల వద్ద 24/7 పకడ్బందీగా తనిఖీలు
- ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల, మార్చి 19, (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దులో 06 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి మద్యం,డబ్బు ఇతర అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలపలు జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ అన్నారు. తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను తనిఖీ చేసి చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ల వివరాలు తెలిపారు.తంగాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి - జిల్లెల్ల చెక్ పోస్ట్, గంభీరావుపేట్ పోలీస్ స్టేషన్ పరిధి - పెద్దమ్మ చెక్ పోస్ట్, ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి - వెంకట్రావ్ పల్లి చెక్ పోస్ట్, వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి ఫజుల్ నగర్ చెక్ పోస్ట్, బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధి - కొదురూపాక చెక్ పోస్ట్, రుద్రాంగి పోలీస్ స్టేషన్ పరిధి - మనాల క్రాస్ రోడ్ చెక్ పోస్ట్ ఉన్నాయన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి మద్యం,డబ్బు సరఫరా కాకుండా జిల్లాలో పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పరిధిలో ఏర్పాటు చేసిన 06 చెక్ పోస్ట్ ల వద్ద జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ మద్యం, డబ్బు రవాణా అడ్డుకట్ట వేయాలని చేయాలని అధికారులను,సిబ్బందిని ఆదేశించారు.ఎన్నికల కోడ్ అమల్లో మిగతా 2లో..



## లోక్ సభ ఎన్నికల దృష్ట్యా జిల్లా సరిహద్దులో చెక్ పోస్ట్ లు ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి..
ఉన్నందున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ అమౌంట్ తీసుకువెళ్లినట్లయితే సీజ్ చేయడం జరుగుతుందిని ఎస్పీ తెలిపారు. అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు, వ్యాపారం, పెళ్లిళ్లు, ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు. నగదుకు సంబంధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమమని అన్నారు. ఎన్నికల నియమావలిని అందరూ పాటిస్తూ వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మొదటిపేజీ తరువాయి..
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎండాకాలం నేపథ్యంలో పరీక్ష రాసిన తర్వాత విద్యార్థులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించాలని అధికారులకు సూచించారు.విద్యార్థులకు నీరసం నుంచి ఉపశమనం కలుగుతుందని, బలం చేకూరుతుందని పేర్కొన్నారు.పరీక్ష కేంద్రంలో పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని, టాయిలెట్లను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే సీసీ కెమెరాల పనితీరును కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష జరిగే సమయంలో అధికారు లు అంతా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, తహసిల్దార్ విజయ్ కుమార్, పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ శోభారాణి, డిఓ సత్యప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ శిబిరాలు-ఉన్నత లక్ష్యాలకు సోపానాలు: ఎస్సై సందీప్




కొడిమ్యాల, మార్చి19,(ప్రజాజ్యోతి): ఎన్ఎస్ఎస్ శిబిరాలు ఉన్నత లక్ష్యానికి సోపానాలని స్థానిక ఎస్సై సందీప్ అన్నారు.మండల కేంద్రంలోని వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాల కరీంనగర్,జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా నాల్గవ రోజు కార్యక్రమంలో ఉదయం శ్రమదాన కార్యక్రమంలో భాగంగా కొడిమ్యాలలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిసరాలను పరిశుభ్రపరిచడం,కళాశాల ఆవరణలోని మూత్రశాలలకు వెళ్లే ప్రదేశంలో కొత్తగా మట్టి రోడ్డును నిర్మించడం జరిగింది.మధ్యాహ్న కార్యక్రమంలో భాగంగా కొడిమ్యాల ఎస్సై సందీప్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని,శిబిరాల ద్వారా సమయపాలన సోదర భావం ఐకమత్యాన్ని పెంపొందించుకుంటూ గ్రామీణ సామాజిక సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండి సమాజాన్ని చైతన్యపరచాలన్నారు.ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంచుకున్న రంగంలో ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తే విజయం తధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్.గోపికృష్ణ,కె.సతీష్ కుమార్,కొడిమ్యాల మాజీ ఉపసర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి,సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎం.రవిచందర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# అధికారం పోయాక సుద్దపూస మాటలా

మొదటిపూజీ తరువాయి..
అయిన వినోద్ రావుకు రాజ్యాంగం గురించి పదేళ్ల లో తెలియరాలేదన్నారు.రాజ్యాంగ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కల్వకుంట్ల కుటుంబాన్ని ఎందుకు నిలదీయలేదనీ,కాంగ్రెస్ పార్టీకి నీతులు చెబుతున్న వినోద్ రావు కేసీఆర్ కు ఆ నీతులు ఎందుకు చెప్పలేదు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చుతామని బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలను వినోద్ రావు ఎందుకు ఖండించలేదనీ,కేటీఆర్, కడియం శ్రీహరి లాంటి వారు నోటికొచ్చినట్లు మాట్లాడుతుంటే తమరు ఏం చేశారన్నారు.లోపల కుట్రలు చేస్తు బయటకు వినోద్ రావు సుద్దపూస కబుర్లు చెబుతున్నాడని బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రభుత్వంపైన కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు.గతంలో కేటీఆర్,హరీష్ రావు మాదిరి ఎమ్మెల్యేల ఇళ్లకు వెళ్లి మేం ప్రలోభ పెట్టడం లేదనీ,కేసీఆర్ నాయకత్వంలో పని చేయడం ఇష్టం లేకనే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మా వైపు చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ కథ ముగిసిందని వారికి అర్థమైంది.. ఎంపీ ఎన్నికల తర్వాత మీ పార్టీ కనిపించదని,కరీంనగర్ లో ప్రజాబలంతో గెలవలేమని వినోద్ రావు డబ్బు సంచులు దింపారనీ డబ్బులు పట్టుబడటంతో నాకేం సంబంధమని బుకాయిస్తున్నాడనీ,ప్రతిమ మల్టీ ఫ్లెక్స్ లో దొరికిన డబ్బు తో నాకేం సంబంధం లేదని వేములవాడ రాజన్న చెంత ప్రమాణం చేయాలన్నారు.వినోద్ రావు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కరీంనగర్ ఎంపీ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

మొదటిపేజీ తరువాయి..
పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు తక్షణమే 10వేల చొప్పున పంట నష్ట పరిహారం అందించాలని కోరారు. వడగళ్ల వర్షం కారణంగా దెబ్బతిన్న పంటలను తక్షణమే సర్వే చేయించి పంట నష్టం అంచనా వేయించి రైతులకు నష్ట పరిహారం అందే విదంగా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గారికి ఫోన్ చేసి కోరారు.పంట పొలాలకు కాల్వల్లో మోటార్లు వేసుకుని నీళ్లు పారించుకున్న గన్నేవానిపల్లి రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలను కోరారు.రైతురాజ్యం పోయింది ఇదెక్కడి అన్యాయమంటూ రైతులుగోసపడుతున్నారు.సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు ఈ అంశంపై వెంటనే స్పందించి రైతులపై పెట్టిన కేసులను ఎత్తివేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ యాసంగి సీజన్ లో జనవరి చివరి మాసంలో సాగు చేసిన వరి పంటలు పొట్టదశలోఉన్నాయని..ప్రభుత్వం విద్యుత్ కోతలు లేకుండా సరఫరా చేస్తే పంటలు ఎండకుండా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవ రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవిందర్ రావు, మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, తెలంగాణ టెక్స్ టైల్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గూడూరి ప్రవీణ్, పీఏసీఎస్ చైర్మన్ రామ్మోహన్, బండ నర్సయ్య, చక్రపాణి, బొల్లి రామ్మోహన్, తిరుపతి, మల్లారెడ్డి, జక్కుల నాగరాజు యాదవ్, శ్రీనాథ్ గౌడ్, మల్లెంకి శ్రీనివాస్, పెంటయ్య, సత్య నాయక్, సంపత్, ముస్తాబాద్ ఎంపీపీ శరత్ రావు, సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సర్వర్ పాషా, వైస్ ఎంపీ శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నర్సింహా రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రావు, గౌతమ్ రావు, డాక్టర్ చంద్రశేఖర్, మనోహర్, వెంకటేష్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు భరోసానిచ్చిన మండల అధ్యక్షుడు ఏల్ల బాల్ రెడ్డి



ముస్తాబాద్ మార్చ్ 19(ప్రజాజ్యోతి) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని సేవాలాల్ తండా,గన్నెవారి పల్లి,ఆవునూరు గ్రామాల్లో సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వానలకు నష్టపోయిన పంటలను పరిశీలించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి మరియు జడ్పిటిసి గుండం నరసయ్య.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట చేన్లు కోతకచ్చే సమయంలో అకాల వర్షాలు పడి నష్టపోవడం రైతులకు చాలా బాధాకరమైన విషయం అన్నారు.పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం ఇప్పించే బాధ్యత మాది అని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో సోమవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షానికి నూతన బస్టాండ్ లో గల చెట్టు మరియు కరెంటు స్తంభం విరిగి మృతి చెందిన ఎల్సాని ఎల్లయ్య కుటుంబాన్ని పరామర్శించారు.ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గజ్జల రాజు,ఎంపిటిసి గుండెల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కలకొండ కిషన్రావు,ఉచ్చిడి బాల్ రెడ్డి,రంజాన్ నరేష్,సోషల్ మీడియా నవీన్,వంశీ,కొండయ్య,మల్లేష్ పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జాతీయ రహదారి నిర్మాణానికి భూ సర్వే ప్రక్రియ పూర్తి చేయాలి

మొదటిపేజీ తరువాయి..
భగీరథ ఇంట్రా, ఉద్యానవన శాఖ అధికారులు జాతీయ రహదారి నిర్మించడం వల్ల ఆయా శాఖల పరిధిలో కలిగే నష్టాలకు, వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలు, అదే విధంగా సేకరించాల్సిన భూమి , రైతులకు చెల్లించాల్సిన నష్టపరిహారం, తదితర అంశాలపై సంపూర్ణ నివేదిక రూపొందించాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణానికి భూ సేకరణకు సంబంధించి భూ సర్వేను అధికారులు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు తప్పనిసరిగా నష్టపరిహారం అందుతుందని, ప్రభుత్వం ప్రకటించే పరిహారం పట్ల రైతులకు సంతృప్తి కలగని నేపథ్యంలో వారు అప్పీలు చేసుకునే అవకాశం కూడా ఉంటుందని, రైతులకు నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా కల్పిస్తూ భూ సర్వే ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, ఆర్.డబ్ల్యు.ఎస్.,ఆర్.అండ్ బి., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామగుండంని అభివృద్ధి చేయడమే మా లక్ష్యం

**త్వరలో 800మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు**
**సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టి తీరుతాం**
**టిఆర్ఎస్ నుంచి వచ్చిన నాయకులకు సముచిత స్థానం**
**ఐదేళ్లలో 2వేల డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు**
**రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**



గోదావరిఖని, మార్చి 19 (ప్రజా జ్యోతి) : రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పునరుద్ఘాటించారు. మంగళవారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిఆర్ఎస్ హయాంలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని బొందల గడ్డగా మార్చారని ఆరోపించారు. అప్పులతో సంబంధం లేకుండా ఇచ్చిన హామీ మేరకు ఐదు గ్యారంటీ లతో పాటు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. వంద రోజులలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా రూ.100 కోట్లకు పైగా నిధులు తెచ్చామన్నారు. త్వరలో 200 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు నిర్మాణం చేపడతామని, ఇందుకోసం ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని, త్వరలో పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో టిఆర్ఎస్ నిర్లక్ష్యం చేసిన 3★800మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు రాజ్ ఠాకూర్ వెల్లడించారు. పాలకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు మరో ఇరిగేషన్ ను రూ.350 కోట్లతో ఏర్పాటుచేసి ఈ ప్రాంతంలోని 17 ఆయకట్టుకు నీటిని సరఫరా చేస్తామన్నారు. రాజీవ్ రహదారిపై సర్వీసులు రోడ్లు లేక అనేక ప్రమాదాలు జరిగి వందల సంఖ్యలో ఈ ప్రాంత ప్రజలు మృత్యువాత పడ్డారని, త్వరలో సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టి ప్రమాదాలను నివారిస్తామని తేల్చి చెప్పారు. స్థానిక హనుమాన్ నగర్ నుంచి మేదర్ బస్తీ వరకు చేపట్టనున్న రోడ్డు కార్యక్రమంలో ఎవరికి అన్యాయం జరగకుండా చూస్తామని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది తలెత్తిన తన దృష్టికి తీసుకురావాలని ఈ ప్రాంత అభివృద్ధి కోసం అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఏడాదికి 3500 డబుల్ బెడ్లు బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేపడతామని, ఐదేళ్లలో 20వేల ఇండ్లను నిరుపేదలకు అందిస్తామని హామీ ఇచ్చారు. గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు అర్హత సాధించిన వారికి కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు. వంద రైతులలో వంద రోజులలో తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఇతర పార్టీల నుంచి నాయకులు తమ పార్టీలో చేరుతున్నారని ఇప్పటికే 22 మంది కార్పొరేటర్లు పార్టీలో చేరారని ప్రస్తుతం టిఆర్ఎస్ పార్టీకి చెందిన 25 మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నట్లు చెప్పారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్ లో చేరిన వారిని నిర్లక్ష్యం చేయకుండా సముచిత స్థానం కల్పిస్తామని మక్కాన్ సింగ్ హామీ ఇచ్చారు. విలేకరుల ఈ సమావేశంలో పార్టీ ,దాని అనుబంధ సంఘాల నాయకులు కాల్వ లింగస్వామి, బొంతల రాజేష్, మహంకాళి స్వామి, పాతపల్లి ఎల్లయ్య, తిప్పారపు శ్రీనివాస్, యుగంధర్, ముస్తఫా, గట్ల రమేష్, దీటి బాలరాజు పాల్గొన్నారు.



## జగిత్యాల రూరల్ మండల్ ఎంపీపీ మంగలారపు మహేష్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

జగిత్యాల రూరల్, మార్చి 19 (ప్రజాజ్యోతి): జగిత్యాల పట్టణంలోని బీఎల్ఎన్ గార్డెన్ లో జగిత్యాల రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు మంగళారపు మహేష్ కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. గోపాల్ రావుపేట, తిప్పన్నపేట మాజీ సర్పంచ్ రౌత్ రాజలింగ్, రౌత్ గంగాధర్, హస్నాబాద్ మల్లారెడ్డి, 300 మంది బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎంపీపీ కి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, జున్ను రాజేందర్, గాజంగి నందయ్య, శ్రీరాముల గంగాధర్, మాజీ దరూరి ఎంపీపీ రమేష్ నాయకులు పాల్గొన్నారు.

## స్టడీ మెటీరియల్ కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -19: ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు 1500 రూపాయల చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ అందించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలోని బీసీ అభ్యర్థులకు టీచర్స్ (ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్) రిక్రూట్మెంట్ 2024 (పాఠశాల విద్యాశాఖ జారీ చేసిన నోటిఫికేషన్) కోసం దరఖాస్తు చేసుకున్న 10 వేల మంది బీసీ (A,B,D)అభ్యర్థులకు 1500 రూపాయల చొప్పున బుక్ ఫండ్ లేదా స్టడీ మెటీరియల్ ఖర్చును అందించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన బీసీ అభ్యర్థులు ఆన్ లైన్ లో www.tsbcstudycircle.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా నేటి నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. స్కూల్ అసిస్టెంట్ కు సంబంధించి గ్రాడ్యుయేషన్, బీఎడ్, టెట్, ఎస్జీటీలకు సంబంధించి ఇంటర్మీడియట్, డైట్, టెట్ లో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు, మరిన్నీ వివరాలకు 040-24071178, 040-27077929 ఫోన్ నంబర్ లలో సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

కథలాపూర్, మార్చి 19(ప్రజాజ్యోతి): మండలంలోని అంబారిపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచి గోపు శ్రీనివాస్ భార్య రాధ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దీంతో పాటు చింతకుంట గ్రామానికి చెందిన వేముల కర్నాకర్, ప్రమాదవశాత్తు పోచవ్వ మరణించగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహిళలు బాగుంటేనే దేశం బాగుంటుంది

**గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి**
**ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు.**
**కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శన క్షేత్రాల పరిశీలన**
**కలెక్టర్ పమేలా సత్పతి**





జమ్మికుంట, మార్చి 19 (ప్రజా జ్యోతి): మహిళలు బాగుంటేనే దేశం బాగుంటుందని, పోషకాహారం తీసుకుంటేనే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం జమ్మికుంట కృషి విజ్ఞాన కేంద్రంలో ఐసిడిఎస్ హుజురాబాద్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. దీనికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అందరం కలిసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని పేర్కొన్నారు. మహిళలు, గర్భిణీలు రక్తహీనత నివారణకు పోషకాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పప్పులు, కూరగాయలు ముఖ్యంగా ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొన్నారు. వీటి ద్వారా మంచి శక్తి వస్తుందని, సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలిపారు. పెద్దలు వ్యసనాలకు దూరంగా ఉండాలని, తద్వారా పిల్లలు కూడా మంచి అలవాట్లు నేర్చుకుంటారని పేర్కొన్నారు. బయట ఫుడ్డు తీసుకోవడం తగ్గించాలని, ఇంట్లోనే బలవద్దకమైన ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. కిషోర బాలికలు, గర్భిణీలు అంగన్వాడీ సేవలను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల పైనే ఉంటుందని తెలిపారు.. జంక్ ఫుడ్ కు దూరంగా ఉండాలని, న్యూట్రిషన్ ఫుడ్ ను తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలను అధికంగా తీసుకుంటే వ్యాధులను పూర్తిగా నియంత్రించవచ్చని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వయంగా చిన్నారులకు అన్నప్రసన చేయించారు. అలాగే పలువురు గర్భిణీలకు సామూహికంగా సీమంతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, అదనపు డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ చందు, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త ఎన్ వెంకటేశ్వరరావు, శాస్త్రవేత్త ప్రశాంతి, ఎంపీడీవో భీమేష్, డిప్యూటీ తహసిల్దార్ రమేష్, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ నాగరాజు, సిడిపిఓ తిరుమల, మెడికల్ ఆఫీసర్లు చందన, వరుణ పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రదర్శన క్షేత్రాల పరిశీలన

కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాల్లో ఏర్పాటు చేసిన ప్రదర్శన క్షేత్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. ప్రతి ప్రదర్శన క్షేత్రం దగ్గరకు వెళ్లి శాస్త్రవేత్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వర్మి కంపోస్టు, ఎర్రల ఎరువు తయారీ, చేపలు, కోళ్ల పెంపకంపై ఏర్పాటు చేసిన ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించారు. వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రంలో చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయని కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో రైతులకు మరింత సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని శాస్త్రవేత్తలకు సూచించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, సీనియర్ శాస్త్రవేత్త ఎన్ వెంకటేశ్వరరావు, శాస్త్రవేత్త ప్రశాంతి, ఆర్టీవో రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్య సంఘం డైరెక్టర్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన పోతరవేణి క్రాంతి



మంథని,మార్చి 19 (ప్రజా జ్యోతి) జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ పెద్దపల్లి పాలకమండలి ఎన్నికలు నిర్వహణ సందర్భంగా మంథని పట్టణానికి చెందిన పోతార వేణి క్రాంతి మంగళవారం జిల్లా మత్స్య సహకార సంఘం డైరెక్టర్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు.మార్చి 23న పాలకమండలి ఎన్నికలు నిర్వహించనున్నారు.మార్చి 19న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల నామినేషన్లు స్వీకరించారు.పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ (రి. నెం. పి -52) యొక్క పాలకమండలి ఎన్నికలను మార్చి 23న నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి బి. రామ్మోహన్ రావు గత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ, హైదరాబాద్ సూచన మేరకు మార్చి 23 న రహస్య బ్యాలెట్ పద్ధతిన జిల్లా మత్స్య పారిశ్రామిక శాఖ సంఘం లిమిటెడ్ యొక్క పాలకమండలి ఎన్నికలను నిర్వహించుటకు తనను ఎన్నికల అధికారిగా నియమించినట్లు జిల్లా సహకార అధికారి కార్యాలయ డిప్యూటీ రిజిస్టర్,ఆడిట్ అధికారి బి.రామ్మోహన్ తెలిపారు. మార్చి 23న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించనున్న ఈ ఎన్నికలో మొత్తం 11 జనరల్ క్యాటగిరి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నట్లు తెలిపారు.పెద్దపల్లి కూనారం రోడ్డులోనీ నందన గార్డెన్ లో మార్చి 19న ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికల నామినేషన్లు స్వీకరణ ఉంటుందని, షెడ్యూల్డ్ కులాలు, తెగల వారు వెయ్యి రూపాయలు, వెనకబడిన తరగతుల వారు రెండు వేలు జనరల్ క్యాటగిరీ వాళ్ళు 4 వేల రూపాయలు రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. అదే రోజు మధ్యాహ్నం 1-30 నుండి 3-00 వరకు నామినేషన్లు పరిశీలించి అర్హమైన నామినేషన్ ల జాబితా ప్రకటించనున్నట్లు తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 3-30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ లు ఉపసంహరణ చేసుకోవచ్చని, నామినేషన్లు ఉపసంహరణ అనంతరం అర్హమైన తుది జాబితా, ఎన్నికల చిహ్నాలు ప్రకటించ నున్నట్లు తెలిపారు.మొత్తం స్థానాలకు మించి అర్హమైన నామినేషన్లు దాఖలు కానీ సందర్భంలో ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థుల పేర్లు మార్చి 19న ప్రకటించడం జరుగుతుందని, పోటీ ఉన్నప్పుడు మార్చి 23న నందన గార్డెన్ లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎన్నికలు నిర్వహించి, మధ్యాహ్నం 3 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేసి అదే రోజు ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని ఎన్నికల అధికారి బి. రామ్మోహన్ ఆ ప్రకటనలో తెలిపారు.




**ప్రభుత్వం కార్మికులను ఆదుకోవాలి**
**చేనేత ఐక్య కమిటీ ఆధ్వర్యంలో కార్మిక కుటుంబంకు ఆర్థికసాయం**

# దయనీయంగా తయారైన సిరిసిల్ల చేనేత కార్మికుల పరిస్థితి

సిరిసిల్ల, మార్చి 19, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలో గతవారం క్రితం ఆత్మహత్య చేసుకున్న తాడుక శ్రీనివాస్ కుటుంబానికి తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం 55 వేల రూపాయలు చెక్కును అందజేశారు. అలాగే బోర్ల శ్రీనివాస్ 25 కిలోల బియ్యం అందజేశారు. వారు మాట్లాడుతూసిరిసిల్ల చేనేత కార్మికుల పరిస్థితి చాలా దయానియంగా తయారైందని రాష్ట్ర చేనేత ఐక్య కమిటీ నాయకులున్నారు. వస్త్ర పరిశ్రమ ఉత్పత్తికి చేతుల పనులు లేక గత ప్రభుత్వం హయంలో బతుకమ్మ చీరల ఉత్పత్తికి సంబంధించిన పేమెంట్లు రాక మాస్టర్ వివర్స్ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించలేకపోతున్నారన్నారు. దీని మూలంగా పొట్ట గడవక అప్పు పుట్టక దిక్కుతోచని పరిస్థితుల్లో చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, బతుకమ్మ చీరల వలన కూడా కార్మికులకు ఒరిగింది ఏమీ లేదన్నారు. గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరల ఉత్పత్తి వలన కొత్త పాలసీ తీసుకువచ్చి ప్రతి కార్మికుడికి నెలకు 20,000 విత్తనం పడే విధంగా అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన అవసరమైన వస్త్రాలను సిరిసిల్ల ఒకటే కాకుండా అన్ని జిల్లాల వారికి సమ ప్రాధాన్యత ఇస్తూ తయారు చేసి చేయించి నేత కార్మిక లోకానికి అండగా ఉండాలని కోరారు. అదేవిధంగా గత వారం రోజుల క్రితం సిరిసిల్ల పట్టణంలో చేనేత కార్మికుడు తడక శ్రీనివాస్ అనే వ్యక్తి పొట్ట గడవక ఆత్మహత్య చేసుకున్న విషయం ప్రభుత్వం దృష్టికి తెస్తున్నామన్నారు. ఆ కుటుంబానికి ఇల్లు కూడా లేదు చాలా దయానియంగా ఉన్నారని, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారన్నారు. వారి కుటుంబాన్ని ఆదుకొని వారికి తక్షణమే ఒక ఇల్లు మంజూరు చేయాలని, అదేవిధంగా చిన్నపిల్లలను గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించాలని అన్నారు. కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా గ్రేషియా ఇవ్వాలని చేనేత తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పక్షాన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్, కోమటిపల్లి సదానందం, కార్యనిర్వహక అధ్యక్షులు సిలివేరి గణేష్, కోశాధికారి చిందం, అంకారపు సునీత, ఎలిగేటి శ్రీనివాస్, జడల చిరంజీవి, రావిరాల శ్రీనివాస్, కుడికాల భాస్కర్, రాపోలు వెంకటేశ్వర్లు, శ్రీ గాదా మైసయ్య, తదితరులు పాల్గొన్నారు

### పవిత్ర రంజాన్ మాసం నేపథ్యంలో
## అవసరమైన ఏర్పాట్లు చేయాలి
**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), మార్చి 19: పవిత్ర రంజాన్ మాసం సందర్భం గా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంభందిత అధికారులను ఆదేశించారు. రంజాన్ మాసం నేపథ్యంలో చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు ఆదేశాలను జారీ చేశారు. జిల్లాలోని మసీదుల వద్ద పారిశుధ్యం పాటించాలని, మసీదుకు వచ్చే రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేయాలని, మసీదు చుట్టు ప్రక్కల ఉన్న వీధిలైట్లు, హైమాస్ లైట్లు వెలగాలని, ఇఫ్తార్ నేపథ్యంలో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టాలని , రంజాన్ పర్వదినం నాడు ఈద్గా, మసీదుల వద్ద చెత్త తొలగించే విధంగా ఏర్పాట్లు చేయాలని, వర్షాల నేపథ్యంలో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక బృందాలను సిద్ధం చేయాలని కలెక్టర్ మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ శాఖలను ఆదేశించారు. రంజాన్ మాసం నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఉండే విధంగా పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని, ఎక్కడ ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా జాగ్రత్త వహించాలని, రంజాన్ పర్వదినం నాడు మసీదుల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, రాత్రిపూట సైతం వాణిజ్య సముదాయాలు తెరిచేందుకు అనుమతించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రంజాన్ నెల సందర్భంగా త్రాగునీరు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, పైప్ లైన్ లేని ప్రాంతాలలో అదనపు నీటి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని, నీటి సరఫరాలో ఎక్కడా లీకేజీలు, కలుషితం కాకుండా చూసుకోవా లని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని, రంజాన్ పండుగ నాడు అదనపు పాలు అందుబాటులో ఉండాలని , గ్యాస్ రిఫిల్లింగ్ కొరత రాకుండా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

## ప్రశాంతంగా జరుగుతున్న 10వ తరగతి పరీక్షలు
**అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**



పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), మార్చి -19: జిల్లాలో 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ ఎన్టిపిసి లోని సెయింట్ క్లైర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరుగుతున్నా యని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ అనుమతి లేదని, ఎట్టి పరిస్థితులలో ఎవరు కూడా సెల్ ఫోన్ తీసుకుని వెళ్లకుండా పకడ్బందీగా చెక్ చేయాలని సంభందిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో 45 పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన పదవ తరగతి హిందీ పరీక్షలో 7,712 మంది విద్యార్థులకు గాను 7,705 మంది విద్యార్థులు హాజరు కాగా, 99.9 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని, మంగళవారం నాడు 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 పరీక్ష కేంద్రాలను, జిల్లా స్థాయి పరిశీలకులు 6 పరీక్ష కేంద్రాలను, డి.ఈ.ఓ. 7 పరీక్షా కేంద్రాలను సందర్శించారనీ, మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, హిందీ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

# పాత్రికేయులకు కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి

**జాతీయ జర్నలిస్టు సంఘాల డిమాండ్**
**కోల్ కతాలో ముగిసిన ఐఎఫ్ డబ్ల్యూజే సమావేశాలు**




కరీంనగర్ మార్చ్ 19 ప్రజాజ్యోతి: దేశవ్యాప్తంగా పాత్రికేయులకు, పాత్రికేయేతర సిబ్బందికి మెరుగైన వేతనాల కోసం కొత్త వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలని పలు జాతీయ జర్నలిస్టు సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. నూతన వేజ్ బోర్డులో ప్రింట్ మీడియా జర్నలిస్టుతో పాటు ఎలక్ట్రానిక్, వెబ్, సోషల్ మీడియా జర్నలిస్టులను చేర్చాలని డిమాండ్ చేశాయి. సోమవారం కోల్ కతాలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) రెండు రోజుల జాతీయ వర్కింగ్ కమిటీ సమావేశాలు ముగింపు సందర్భంగా ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే), పీటీఐ ఎంప్లాయిస్ యూనియన్స్ ఫెడరేషన్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఎన్ యూజే) తదితర సంఘాలతో కూడిన నేషనల్ కాన్ఫడరేషన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఆర్గనైజేషన్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలకు చెందిన దాదాపు రెండు వందల మంది ప్రతినిధులు పాల్గొన్నారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.1955 నాటి వర్కింగ్ జర్నలిస్టుల చట్టాన్ని సవరించి, ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్, వెబ్, సోషల్ మీడియాలను చట్టం పరిధిలోకి తీసుకురావాలని సమావేశం కోరింది. పార్ట్ టైం రిపోర్టర్లు, గ్రామీణ విలేకరులకు వేజ్ బోర్డు అమలు చేయాలని, జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సమావేశం డిమాండ్ చేసింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో మీడియా సంస్థలు జర్నలిస్టులను చట్టవిరుద్ధంగా, అక్రమంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నాయని ఆరోపిస్తూ,ఈ అక్రమ తొలగింపులను సమావేశం తీవ్రంగా ఖండించింది. అక్రమ తొలగింపు చర్యలపై న్యాయ పోరాటం చేయడానికి జాతీయస్థాయి లీగల్ కౌన్సిల్ ను ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది. దేశవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల అక్రమ తొలగింపు కేసులు, వేజ్ బోర్డు కేసులను లీగల్ కౌన్సిల్ కు అప్పగించాలని తీర్మానించారు. ప్రెస్ కౌన్సిల్ స్థానంలో జాతీయ స్థాయిలో మీడియా కౌన్సిల్ ఏర్పాటు చేయాలని, మీడియా కౌన్సిల్ కు అధికారాలను కల్పించి వివిధ జాతీయ స్థాయి జర్నలిస్టు సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలని సమావేశం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. అదే విధంగా జాతీయ స్థాయిలో జర్నలిస్టులకు పెన్షన్ విధానం తీసుకురావాలని, వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టు సంక్షమ నిధిని ఏర్పాటు చేయాలని సమావేశం కోరింది. ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టుల సమస్యలపై ఆయా రాష్ట్రాల ప్రతినిధులు నివేదికలు సమర్పించారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, గ్రామీణ జర్నలిస్టుల స్థితి గతులు, జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు తదితర సమస్యలపై ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడి బాపురావు నివేదించారు. ఈ సమావేశంలో ఐఎఫ్ డబ్ల్యూజే సెక్రటరీ జనరల్ విపిన్ దులియా, ఎన్ యూజే అధ్యక్షుడు అశోక్ మాలిక్, సెక్రటరీ జనరల్ శర్మ పీటీఐ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఇందుకాంత్ దీక్షిత్, ప్రధాన కార్యదర్శి బలరాం సింగ్ దహియా, ఐఎఫ్ డబ్ల్యూజే ఉపాధ్యక్షులు విశ్వదేవ్ రావు, మోహన్ కుమార్, సంతోష్ చతుర్వేది, అతుల్ పాల్, విజయ్ పాల్(త్రిపుర), సంతోష్ మధుకర్(బీహార్) తదితరులు పాల్గొన్నారు. సమావేశాల అనంతరం జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు కోల్ కతాలోని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా(పీటీఐ) కార్యాలయాన్ని సందర్శించారు.

# బహుజన సమాజ్ పార్టీ నాయకుల గెలుపు కోసం కృషి చేయాలి

**జిల్లా అధ్యక్షుడు వర్ధవెల్లి స్వామి గౌడ్**

సిరిసిల్ల, మార్చి 19, (ప్రజాజ్యోతి): బహుజన్ సమాజ్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వర్ధవెల్లి స్వామి గౌడ్ అధ్యక్షతన జిల్లా అత్యవసర సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హాజరైన అంకని భాను మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన సమాజ్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరినందున బహుజన సమాజ్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఏలాంటి ఆందోళన చెందకుండా ఉండాలని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా నాయకత్వం మొత్తం బీఎస్పీ పార్టీతోనే ఉంటారని తెలియజేశారు. అదేవిధంగా బహుజన సమాజ్ పార్టీ మహానీయులోధ్యమమని, ఈ ఉద్యమంలోనికి ఇలాంటి వాళ్ళు వస్తు వుంటారన్నారు. నిజమైన బహుజన వాదానికి పుట్టినిల్లు అయిన బహుజన సమాజ్ పార్టీ ద్వారానే బహుజన రాజ్యం సిద్దిస్తుంది కాబట్టి కార్యకర్తలు ఎవరు నిరుత్సాహానికి గురి కాకుండా ఉంటూనే మరింత బలంగా తయారయ్యి, పార్టీని బలోపేతం చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలలో రెట్టించిన ఉత్సాహంతో పనిచేసి, బహుజన సమాజ్ పార్టీ నాయకుల గెలుపు కోసం పూర్తి స్థాయిలో పని చేయాలని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎనగందుల వెంకన్న, జిల్లా ఇన్చార్జిలు చాకలి రమేష్, పిట్టల భూమేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేందర్, జిల్లా ప్రచార కార్యదర్శి యారపు రాజబాబు, జిల్లా ట్రెజరీ అబ్దుల్ నబీ, జిల్లా కార్యదర్శి తాటిపెల్లి అంజన్న, జిల్లా కార్యదర్శి అరుకాల రమేష్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి చెక్కపెల్లి శ్రీనివాస్, అధ్యక్షుడు లింగంపల్లి మదుకర్, నియోజకవర్గ కార్యదర్శి




ఇసంపల్లి కొమురయ్య, వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు గసికంటి అరుణ్, జిల్లా బి వి ఎఫ్ కన్వీనర్ నరేష్, సిరిసిల్ల నియోజకవర్గ బివిఎఫ్ కన్వీనర్ సురేష్, సిరిసిల్ల పట్టణ అధ్యక్షులు తడుక బాను, ఉపాధ్యక్షుడు మెరుగు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి మెరుగు శీను, వివిధ మండలాల అధ్యక్షులు గుండు ప్రేమ్ కుమార్, గజ్జెల ప్రశాంత్, ముస్తాబాద్ మండల ఇంచార్జీ జోగేల్లి శ్రీనివాస్, వేములవాడ మీడియా కో ఆర్డినేటర్ కాదాసు మహేందర్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓడేడు మానేరులో అక్రమ వసూళ్లకు చెక్

**అక్రమ వసూల్ రాజాలపై**
**కొరడా దులిపిన అధికారులు**

మంథని, మార్చి 19 (ప్రజా జ్యోతి) ; ముత్తారం మండలం మానేరు వాగులో అనధికారిక మట్టి రోడ్డు నిర్మించి టోల్గేట్ ఏర్పాటుచేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వసూల్ రాజాలకు మంగళవారం అధికారులు చెక్ పెట్టారు. గత కొన్ని నీళ్లు గా ఈ తతంగం నిర్భయంగా నిర్వహిస్తున్నారు. టిఆర్ఎస్ నాయకుల



అండదండలతో గతంలో తమ ఇష్టారాజ్యంగా మానేరు వాగులో టోల్ టాక్స్ ను ప్రయాణికుల నుండి నిర్బంధంగా వసూలు చేశారు. రాత్రి పగలు తేడా లేకుండా మానేరు వాగులో టోల్గేట్ ఏర్పాటుచేసి వసూళ్లకు పాల్పడుతున్న వారిని అధికారులు మంగళవారం అడ్డుకున్నారు. గత మూడు నెలలుగా కొంతమంది మానేరు నదిలో మట్టి పోసి రోడ్డు వేశారు. ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా రోడ్డు వేసుడే కాకుండా అక్కడ ఒక చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వాహనదారుల వద్ద నుంచి డబ్బులు నిర్బంధంగా వసూలు చేస్తున్నారు. దీంతో వారి అక్రమ వసూళ్ల వ్యాపారం మూడు వేలు ఆరు వాహనాలుగా కొనసాగుతోంది. దాదాపు రోజుకు ఒక లక్ష రూపాయల పైనే అక్రమార్కులు డబ్బు వసూలు చేస్తుండడంతో ఆగ్రహించిన ప్రయాణికులు, వాహనదారులు, మండల ప్రజలు, పాత్రికేయులకు సమాచారం ఇవ్వడంతో గత కొన్ని రోజులుగా పలు పత్రికల్లో వరుస కథనాలు వెలుపడ్డాయి. అధికారులను వివరణ కోరగా స్పందించిన ముత్తారం తహసీల్దార్ సుమన్, ఎంపీడీవో లలిత, ఎస్సై మధుసూదన్ రావు, ఐబిజేఈ రఫీ, మంగళవారం ఓడేడు మానేరు సందర్శించి అక్రమవసులకు అడ్డుకట్ట వేశారు. జెసిబి ని తీసుకొచ్చి అక్రమంగా వేసిన రోడ్డును తవ్వించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి లేకుండా ఎవరైనా అక్రమ వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా మానేరులో మట్టి పోసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని తమకు ఫిర్యాదులు కూడా అందాయని దీంతో ఉన్నతాధికారుల సూచనలతో రోడ్డు ధ్వంసం చేశామన్నారు. ఇక రాబోయే రోజుల్లో కూడా ఎవరైనా మట్టిపోసి ప్రయాణికుల దగ్గర డబ్బులు వసూలు చేయరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మధుసూదన్ రావు, ఎస్సై భవాని, పంచాయతీ కార్యదర్శి స్వప్న వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పోషణ పక్వాడ కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల, మార్చి 19, (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా తుర్కశినగర్ లో పోషణ పక్వాడ లో భాగంగా జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మి రాజం అధ్యక్షతన మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక ఆహారం, సాంప్రదాయ ఆహారం, చిరుదాన్యాలతో తయారు చేసిన వంటకాల పైన అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పిడి లక్ష్మిరాజం, ఎసిడిపిఓ సుచరిత, సూపర్ వైజర్ నిర్మల దేవి, డిహబ్ రోజా, అంగన్వాడి టీచర్లు పద్మ, ఏసుమణి, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత



మెట్ పల్లి, ప్రతినిధి మార్చి 19 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి కాంక్రీట్ లిఫ్ట్ మిల్లర్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. లేబర్ పనికి వెళ్లిన పిట్ల సాయమ్మ, ద్వారగుల రాజమణిలు పని చేస్తున్న క్రమంలో వారికి తేలికపాటి గాయాలు కావడంతో సాయమ్మకు 3వేలు, రాజమణికి 3 వేలు మెట్ పల్లి కాంక్రీట్ లిఫ్ట్ మిల్లర్ ఓనర్స్ యూనియన్ వారు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సురిగాల శంకర్, ఉపాధ్యక్షుడు షేక్ కమల్ పాషా తో పాటు యూనియన్ సభ్యుల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన

గోదావరిఖని, మార్చి 19 (ప్రజా జ్యోతి) : రామగుండం నియోజక వర్గం వీర్లపల్లి ఈశ్వర కృప వృద్ధ ఆశ్రమంలో సఫలీకృత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రామగుండం కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ ,జిల్లా సంక్షేమ అధికారి రపూఫ ఖాన్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ మానవ జీవనశైలిలో జీవిత చక్రం చూస్తే ఎవరైనా వృద్ధాప్యానికి రావాల్సిందేనని, వృద్ధులను ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా వారిని మంచిగా చూసుకోవాలని, ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం నిర్వహించిన నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందించారు.సుమారు 200 మంది హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఆశ్రమ నిర్వాహకులు పిటి స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సీతా రామరెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం అధ్యక్షురాలు తానిపత్తి విజయలక్ష్మి , బంక కళావతి, మనీషా అగర్వాల్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ రాజశేఖర్, దుర్గ ప్రసాద్, నాగిరెడ్డి, మల్లికార్జున్ ,హౌసింగ్ డాక్టర్ ఆసంపెల్లి ఆనంద్ బాబు ,ఆశ్రమ నిర్వాహకులు గంట సత్తయ్య,మాధవరెడ్డి,లింగమూర్తి ,వెంకటయ్య, రామచందర్ , శ్రీనివాసరావు, సత్యనారాయణ తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# ప్రభుత్వ దవాఖానలో డెలివరీలు చేయించుకోవాలి

**అందుబాటులో అత్యుత్తమ సౌకర్యాలు**
**అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి**
**నిబంధనల ప్రకారం నడుచుకోండి**
**ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడండి**
**ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష**
**కలెక్టర్ పమేలా సత్పతి**
**చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన**







కరీంనగర్, మార్చి 19, (ప్రజాజ్యోతి):గర్భిణులు ప్రైవేటు దవాఖానలకు వెళ్ళకుండా ప్రభుత్వ దవాఖానల్లో డెలివరీలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ప్రభుత్వ దవాఖానల్లో అత్యుత్తమ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. మంగళవారం వీణవంక మండలం చల్లూరు గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని పరిశీలించారు. మహిళలకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న వైద్య పరీక్షలపై సిబ్బందిని కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. గర్భిణీలు ప్రైవేటు హాస్పిటల్ ల్లోకి వెళ్లి అనవసరంగా డబ్బులు



ఖర్చు చేసుకోవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వ హాస్పిటల్లో డెలివరీలు చేయించుకోవాలని, ఈ మేరకు అధికారులు వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నార్మల్ డెలివరీలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఐపి వార్డు, ఆపరేషన్ థియేటర్ ను కలెక్టర్ పరిశీలించారు. హాస్పిటల్ కి సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, హుజురాబాద్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ చందు, మెడికల్ ఆఫీసర్ కీర్తన, సిహెచ్ఓ సాజిత్ హుస్సేన్, మహిళా వైద్యులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**నిబంధనల ప్రకారం నడుచుకోండి**

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో అధికారులంతా నిబంధనల ప్రకారం పని చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. మంగళవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో వివిధ పథకాల కింద ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనుల పై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అత్యవసరమైన విద్యుత్తు, తాగునీటి సరఫరాకు ఆటంకం కలుగకుండా చూడాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. నిబంధనలు పాటించకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, సిపిఓ కొమురయ్య, ఇరిగేషన్ ఎస్ఈ శివకుమార్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ గంగాధర్, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీని మూడోసారి ప్రధాని గా చేయాలి

**బిజెపి నాయకులు**

గోదావరిఖని, మార్చి 19 (ప్రజా జ్యోతి): ప్రధానమంత్రి మోడీని మూడోసారి ప్రధానమంత్రిగా చేయాలని బిజెపి నాయకులు విజ్ఞప్తి చేశారు. మంగళవారం రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ సంజయ్ నగర్ లో బిజేపీ ఆధ్వర్యంలో లబార్థి సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు ,కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు లబ్ది పొందిన లబ్ది దారులను కలిశారు. ప్రధాని నరేంద్ర మోదీ పేదప్రజల కోసం చేస్తున్న సంక్షేమ పథకాల ను వివరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ దేశంలోని పేదలు,యువత ,రైతులు, మహిళల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ప్రధాన మంత్రి గరీబ్, కళ్యాణ్ యోజన ద్వారా 80కోట్ల మంది భారతీయులకు ఉచిత రేషన్ పంపిణీ, 10కోట్లకు పైగా ఉచిత ఎల్పీజి ఉచిత గ్యాస్ కనెక్షలు, 12కోట్ల మరుగు దొడ్ల నిర్మాణ చేపట్టారని, రానున్న ఎన్నికల్లో బీజేపీ కి ఓటు వేసి నరేంద్రమోదీ ని మూడోవ సారి ప్రధాని గా చేయాలని కోరారు.దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా చేసేందుకు ప్రతి ఒక్క భారతీయులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. మే13న జరుగనున్న పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు . బీజేపీ విటల్ నగర్ మండల అద్ధ్యక్షులు అడ్డూరి రాజేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ లబార్డి సంపర్క్ అభియాన్ పార్లమెంట్ కన్వీనర్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు మాతంగి రేణుక, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్,జనగామ జోన్ మండల అద్ధ్యక్షులు మామిడి సంపత్,రామగుండం జోన్ మండల అద్ధ్యక్షులు మంద శ్రీనివాస్,నాయకులు వడ్డేపల్లి సదానందం,కొలిపాక విజయ లక్ష్మి ,సల్ల వేణు రెడ్డి దుబ్బసి లక్ష్మణ్ పాల్గొన్నారు.



# తెలంగాణ భూభాగాన్ని ఆంధ్రకు దారాదత్తం చేసిన మోడీ సర్కార్

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**
**జువ్వాడి కృష్ణారావు**

కోరుట్ల టౌన్, మార్చి 19(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని ఏడు మండల కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రావడంతోనే ఆంధ్రప్రదేశ్ కు ధారాధాత్తం చేసిందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావుఅన్నారు. మంగళవారం నియోజకవర్గ కోరుట్ల పట్టణంలోని ఆయన స్వగృహం "జువ్వాడి భవన్ "లో విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా గాంధీ యూపీఏ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని ఆ తర్వాత కేంద్రంలో అధికారములోకి వచ్చిన నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి ఏడు మండలాలను గుట్టుచప్పుడు కాకుండా ఆంధ్ర ప్రాంతంలో కలిపి వేసిందని తీవ్రంగా దుయ్యబట్టారు. విభజన సమయంలో ఆనాటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి గిరిజన యూనివర్సిటీ కోచ్ ఫ్యాక్టరీఐ టి ఐ ఆర్ లాంటి ఎన్నో విభజన హామీలు పొందుపరిచిందని ఆ తర్వాత మోడీ ఆ హామీలను తుంగలో తొక్కాడని అన్నారు. ఆనాడు అత్యున్నత చట్టసభైన పార్లమెంటు సాక్షిగా ప్రధానమంత్రినరేంద్ర మోడీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేంద్రంలోని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తల్లిని చంపి బిడ్డను వేరు చేసింది అని తెలంగాణ ఏర్పాటుపై తన అక్కసు ను వెళ్లగక్కాడని అన్నారు కేంద్రంలో 2014లో అధికరానికి వచ్చినటువంటి బిజెపి ప్రభుత్వం ఈ రోజు వరకు తెలంగాణ ప్రాంతానికి ఏమి చేసిందో చెప్పాలని జువ్వాడి కృష్ణారావు సూటిగా ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పనిచేస్తుందని పేదవాడి రక్తాన్ని పీల్చి పిప్పి చేస్తుందని దఅన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలను సాధిస్తుందని నిజామాబాద్ లోక్ సభ పరిధిలోని కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజారిటీ వస్తుందని పార్టీ నాయకులు కార్యకర్తలు సైనిక స్ఫూర్తితో శ్రమించాలని జువ్వాడ కృష్ణారావు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.





## L. F. S లో కిషోర బాలికలకు ఆరోగ్య అవగాహన సదస్సు

కోరుట్ల టౌన్, మార్చ్ 19 ( ప్రజాజ్యోతి ) ; స్థానిక కోరుట్ల పట్టణం లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో సాధన హాస్పిటల్ ప్రముఖ వైద్య నిపుణురాలు డాక్టర్ అనురాధ జగదీశ్వర్ గారు లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ విద్యార్థునిలకు శరీరకంగా వచ్చే మార్పులు మరియు ఆరోగ్యం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇవ్వడం జరిగింది.స్కూల్ కరెస్పాండంట్ తుమ్మ నపల్లి సత్యనారాయణ గారు మాట్లాడుతూ అమ్మాయిలు తగిన పోషకాలు కలిగిన ఆహారం తీసుకుంటూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. అనంతరం డాక్టర్ అనురాధ గారిని సన్మానిచడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్ కుమార్, తుమ్మనపల్లి చంద్ర ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆపదలో అండగా అది శ్రీనివాస్



కోనరావుపేట మార్చి 19 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో జరుగు తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ జమధాగ్నిల కళ్యాణ మహోత్సవానికి మంగళవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొనేందుకు వచ్చారు. అక్కడే జాతరలో కోరుట్లకు చెందిన బొమ్మలు అమ్ముకుంటున్న ఓ మహిళ తన కొడుకు ఆరోగ్యం బాగోలేదని ప్రభుత్వ విప్ కు విన్నవిం చుకోవడంతో తక్షణమే స్పందించిన ఆది శ్రీనివాస్ కరీంనగర్ లోనే ఓ ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడారు. వారు నిశ్చింతగా ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోవచ్చని వారికి అన్ని ఏర్పాట్లు చేస్తానని భరోస ను ఇచ్చారు.

## జనశక్తి నక్సలైట్ల పేరుతో బెదిరించిన వ్యక్తి అరెస్టు



కోనరావుపేట మార్చి 19 (ప్రజాజ్యోతి): జనశక్తి నక్సలైట్ల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి డబ్బులు వసూలు చేస్తున్న చేన్నమనేని పురుషోత్తం రావు ను కోనరావుపేట పోలీసులు మంగళవారం రిమాండు కు తరలించినట్లు వేములవాడ డి.ఎస్.పి నాగేంద్ర చారి ఒక ప్రకటనలో తెలిపారు. బోయినపల్లి మండలం కొదురుపాక గ్రామానికి చెందిన అతను జనశక్తి అరుణోదయ సంస్థలో పని చేస్తున్నా నని చెప్పి పార్టీ ఫండ్ పేరిట ప్రజల వద్ద అధిక మొత్తంలో డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్నందున అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. జనశక్తి పేరు మీద ఎవరైనా ఫోన్ కాల్ చేసి బెదిరిస్తే సంబంధిత పోలీస్ స్టేషన్లో గానీ, జిల్లా పోలీస్ కార్యా లయంలో గానీ సమాచారం అందించాలని సూచించారు. అటువంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామ న్నారు. సమా చారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచు తామని వెల్లడించారు.

## రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న
# ప్రైవేటు అంబులెన్స్ యాజమాన్యం

**మార్గ మధ్యలో మొరయిస్తున్న అంబులెన్స్ లు**
**ప్రథమ చికిత్స చేసే టెక్నీషియన్ ఎక్కడ ?**
**అంబులెన్స్ లలో ఆక్సిజన్**
**సిలిండర్, కనీస సౌకర్యాలు లేవ్వు**




జమ్మికుంట,మార్చి19( ప్రజా జ్యోతి): రోగుల అత్యవ సర పరిస్థితిలో వినియోగించే అంబులెన్స్ యాజమా నులు నిర్లక్ష్య వైఖరులతో ప్రాణాలకే చేటు చేకూరు తుంది.. కొంతమంది నిరుపేదలు వీళ్ళ నిర్వాహకం వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. కనీసం మౌలిక వసతులు లేకుండా, కనీసం డీజిల్ పెట్రోల్ కూడా చూసుకున్న పాపాన పోవడం లేదు. టెక్నీషియన్ లేకుండా డబ్బు సంపాదనే ధ్యేయంగా ప్రాణాలతోనే చెలగాటమాడుతు న్నారు. వేలాది రూపాయలు డిమాండ్ చేసి దండుకుం టున్నప్పటికీ ప్రాణాలకు మాత్రం భద్రత లేదు. వీరి నిర్వహణ వల్ల ఎంతో మంది పేద ప్రజలు తమ కుటుంబ సభ్యులను, కుటుంబ పెద్దలను కోల్పోతున్నారు. ఇంతటి నిర్లక్ష్యం వహిస్తున్న అంబులెన్స్ నిర్వాహ కులపై తక్షణమే చర్యలు తీసుకొని ప్రాణాలు కోల్పోకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకున్నారు. వీటిపై తక్షణమే చర్య తీసుకోవాల్సిందిగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య అధికారులు చర్య తీసుకుని మరికొంతమంది నిరుపేదల ప్రాణాలు గాల్లో కలవ కుండా చూడాలని, అంబులెన్స్ సర్వీస్ లో కనీస సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక పేద ప్రజలు కోరుతున్నారు.

# ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

**శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో**
**పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



కోనరావుపేట మార్చి 19(ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలోని గౌడ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జమధాగ్ని కళ్యాణ మహోత్సవంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొనీ ఎల్లమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆయురారో గ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నమ న్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సభ్యులు ప్రభుత్వ విప్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, లంబాడి లైక్ జిల్లా అధ్యక్షుడు బానోతు నరేష్, నాయకులు మానుక సత్యం,దర్ర రవి,పుంగం గౌడ్, బైరగొని నందు గౌడ్, కర్రోల్ల శంకర్, సామాజిక కార్యకర్త నగేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం వెంటనే చెల్లించాలి

**బిజెపి నాయకుల డిమాండ్**

ముస్తాబాద్ మార్చి 19(ప్రజాజ్యోతి) : రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల పరిధిలో సోమవారం రాత్రి కురిసిన అకాల వడగళ్ల వాన బీభత్సవం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మేరుగు అంజగౌడ్ ఆధ్వర్యంలో నష్టపో యిన రైతుల పొలం దగ్గరకు వెళ్లి పంట పొలాలను పరిశీలించి రైతులను ఆదుకో వాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వం నీ డిమాండ్ చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి బోయిన గోపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతుల పక్షాన రైతులకు నష్ట పరిహారం ఇచ్చేంతవరకు భారతీయ జనతా పార్టీ పక్షాన ఉద్యమం చేపడతా మని గోపి హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో మండల నాయకులు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకం తోనే కూలీలకు ఉపాధి

**డి ఆర్ ఓ రవీందర్**



కాల్వ శ్రీరాంపూర్ ,(ప్రజా జ్యోతి), మార్చి 19: ఉపాధి హామీ పథకం తోనే కూలీలకు ఉపాధి దొరుకుతుందని ఉపాధి హామీ పనిని అధికారులు పక డ్బందీగా చేపట్టాలని డిఆర్ఓ రవీందర్ సిబ్బందికి సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మంగపేట్ గ్రామంలో చేపడుతున్న పనులను ఆయన బుధవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు రోజువారి కూలీ 250 రూపాయలు తగ్గకుండా కొలత లను ఏర్పాటు చేసి కూలీలతో పని చేసే విధంగాసిబ్బంది చూడాలనిఅన్నారుకొలతల పట్ల కూలీలకు అవగాహన కల్పించా లనిఅన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కలికోట రామ్మోహన చారిఎంపిఓ గోవర్ధన్ఏపీ డి సత్య నారాయణ జై కృష్ణస్వామిఏపీఓ మంజుల టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ ఫీల్డ్ అసిస్టెంట్ కోమల ఉపాధి హామీ కూలీలు తదిత రులు పాల్గొన్నారు